## ముఖ్య మంత్రిని కలిసిన సర్పంచ్


ముఖ్య మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న సర్పంచ్

గోరంట్ల,జనవరి 16,(ప్రభాతవార్త)
మండల పరిధిలోని నాసిన కంపెల్లో మంగళవారం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని గోరంట్ల మేజర్ పర్వంచ్ సరోజ నానేనాయక్, మండల సచివాలయ కన్వీనర్ కేసిరెడ్డి నరసింహారెడ్డి(సమర) మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## వైభవంగా నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవం


సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవం, విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

పావగడ, జనవరి 16 ప్రభాతవార్త
పావగడ తాలూకాలోని నాగలమడక అంత్య సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 20 నిమి షాలకు స్వామివారి రథాన్ని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్, తహశీల్దార్ వరద రాజులు ప్రారంభించారు. జాతరకు కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

**నాగలమడక దేవస్థానం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్**

మంగళవారం నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ.. నాగలమడక దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కోవిడ్ సమయంలో జాతర సరిగా జరగలేదని ఇప్పుడు అధిక సంఖ్యలో భక్తులు హాజరైనట్లు తెలిపారు. దేవస్థానంలో పని చేసే అర్చకులు, సిబ్బందికి మధ్య సఖ్యత లేక అభివృద్ధి కుంటుపడిందన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. అర్చకులు బద్రీనాథ్‌పై అనేక ఆరోపణలు కూడా వచ్చినట్లు అభిప్రాయ పడ్డారు. మీ సమస్యలు ఉ ంటే కోర్టుకు వ ఎళ్లి పరిష్కరించుకోండి మీ విబేదాలతో భక్తులకు ఇబ్బంది కలిగించ వద్దంటూ సూచించారు. త్వరలోనే దేవాలయ శాఖ మంత్రితో మాట్లాడి నూతన దేవస్థానం నిర్మాణానికి చర్యలు తసీఉకుంటామని హామీ ఇచ్చారు. ఇతని వెంట ఎగువపల్లి నాని, శంకర్‌రెడ్డి, టెంకాయల రవి, రాజేష్, గ్యాస్ నారాయణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీసబ్రమణ్యస్వామి షష్టి వేడుకలు

-భారీ సంఖ్యలో హాజరైన భక్తులు



చిలమత్తూరు, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని చెనేపల్లి గ్రామంలో వెలసిన శ్రీనాగసుబ్రమణ్యస్వామి షష్టి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే సుప్రభాతసేవతో మొదలై రుద్రాభిషేకంతో ప్రత్యేక పూజలు జరిగాయి. వివిధ రంగుల పూలహారాలతో అలంకరించి భక్తులకు దర్శనసౌకర్యం కల్పించారు. భక్తులు ముందుగా పుట్టలోకి పాలు పోసి ప్రత్యేక పూజలు చేసి మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు చెనేపల్లి గ్రామస్తులు, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రెండు రోజలుగా అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 16 ప్రభాతవార్త
మండల కేంద్రమైన లేపాక్షిలో ఉచిత అన్నదాన భవనంలో గత రెండు రోజులుగా అధికారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు రెండు రోజుల్లో 2 వేల మంది వంతున రెండు రోజులకు 4 వేల మందికిపైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి సభ్యులు రామాంజినేయులు, రాంప్రసాద్, అంజనరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, జయన్న, వీరన ్న, ఆనంద్‌రెడ్డి, కృష్ణ లక్ష్మినారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షురాలు షర్మిలకు శుభాకాంక్షలు

- కాంగ్రెస్ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ



గోరంట్ల,జనవరి 16,ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన షర్మిలకు కాంగ్రెస్ మండల కన్వీనర్ శుభాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి షర్మిల రాకతో పూర్వవైభవం వస్తుందని కాంగ్రెస్ పార్టీ భలోపేతనికి షర్మిల నాయకత్వంలో మరింత ఉత్సహంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంతోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని గోరంట్ల మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ తెలిపారు.

## యువకుల మధ్య గొడవ చాకులతో దాడి

పావగడ, జనవరి 16 ప్రభాతవార్త


గాయపడిన యువకులు

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర సరిహద్దు రాజవంతి సమీ పంలో ఉన్న రిలాక్స్ రెస్టారెంట్, బార్ సమీపంలో యువకుల మధ్య గొడవ జరగడంతో చాకులతో దాడి చేయడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వివరాల మేరకు రాజవంతి సమీపంలోని రిలాక్స్ రెస్టారెంట్, బార్‌లో మద్యం సేవించడానికి వెళ్లిన యువకులు ఎ గువ అచ్చంపల్లికి చెందిన సురేష్‌నాయక్, గోపాల్‌నాయక్, ఆమిదాలగొందికి చెందిన సంజయ్‌కుమార్‌లు మద్యం మత్తులో రాజవంతికి చెందిన మనోజ్, అనిల్, ఆర్ హొసకోటకు చెందిన అశోక్‌లపై కత్తులతో దాడి చేసినట్లు తెలిపారు. విషం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన వెళ్లిన వారిని అరెస్టు చేసి గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం తుమకూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ సురేష్, ఎస్సై గురునాథ్ నేతృత్వంలో వీరిని అరెస్టు చేయడంతో చాకచక్కంగా వ్యవహరించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## శ్రీవీరేంద్రహెగ్డే చిత్రపటానికి పాలాభిషేకం


వీరేంద్రహెగ్డే చిత్రపటానికి పాలభిషేకం చేసి, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర జనవరి 16 ప్రభాతవార్త
సత్యసాయి జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాలు మరియు మడకశిర మున్సిపాలిటీని శ్రీధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారు దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందుకు స్థానిక అమరాపురం బస్టాండ్ నందు గౌరవనీయులు పెద్దలు శ్రీవీరేంద్రహెగ్డే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు మరియు తెలుగుదేశం నాయకులు సోమవారం పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ శ్రీధర్మస్థల గ్రామీణాభివ ృద్ధి ట్రస్ట్ వారికి మడకశిర నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలను తెలియజేశారు. ఈ ధర్మస్థల గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా మహిళలకు. విద్యార్థులకు, రైతులకు, యువతకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడునని తెలియజేశారు. జలసంరక్షణ, పచ్చదనం పెంపు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలతో అభివృద్ధి చేస్తారని అన్నారు. ఇంతవరకు ఈ ట్రస్టు వారు కర్నాటక ప్రాంతాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేశారని మొట్ట మొదటి సారిగా ఆంధ్ర రాష్ట్రంలోని మడకశిర ప్రాంతాన్ని దత్తత తీసుకోవడం శుభపరిణామమని ఆయన అన్నారు. తేదేపా రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పిటీసి డాక్టర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మడకశిర ప్రాంతంపై ఉన్న అభిమానంతో పదేళ్ల నుండి ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారితో మాట్లాడి కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గానికి తీసుకువచ్చేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి మడకశిర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలను తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యకలాపాలు త్వరలోనే మొదలవుతాయని ఈ కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గం ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, తలమర్ల సుబ్బరాయుడు, మంజునాథ్, జయకుమార్, కల్లుమర్రి నాగరాజు, బేగార్లపల్లి రవి, కాంతరాజు, వైబి.హళ్ళి రవి, భక్తర్, నరసింహరాజు. నరసింహారెడ్డి, కిష్టప్ప, ఓబన్న, హనుమంతు, పుట్టయ్యచౌదరి, తిమ్మరాజు, నాగభూషణ తదితర తేదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## 40 కుటుంబాలు తేదేపాలో చేరిక


తేదేపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గుండుమల

మడకశిర జనవరి 16 ప్రభాతవార్త
నియోజకవర్గంలోని గుడిబండ మండలపరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన వైకాపా పార్టీ మాజీ ఉప సర్పంచ్ నరసింహమూర్తి, కెంపన్న, హనుమంతరాయప్ప, తిప్పేస్వామి, అరుణ్‌కుమార్, లక్షన్నలతో పాటు 15 కుటుంబాలు, మడకశిర మండలపరిధిలోని హరేసముద్రం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఆనంద్, ఈరమాలప్ప తరపున 10 కుటుంబాలు మరియు మడకశిర పట్టణానికి చెందిన ప్రసాద్ వాళ్ల అనుచరులు 15 కుటుంబాలు మొత్తం 40 మంది వైకాపాకు రాజీనామా చేసి సోమవారం తేదేపా నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తేదేపాలోకి చేరారు. వాళ్లందరికి గుండమల తిప్పేస్వామి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసిల పోరుబాటు ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టుతాము

- జిల్లా టిడిపి వక్కలిగ సాధికారిక అధ్యక్షుడు బిఎల్ఆర్ వీరక్యాతరాయప్ప



అమరాపురం,జనవరి 16,ప్రభాతవార్త
రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేంక విధానాలను బీజిల పోరుబాటు ద్వారా గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించి ప్రభుత్వ వ్యతిరుక విధానాలను ఎండగట్టుతామని సత్యసాయి జిల్లా టిడిపి వక్క లిగ సాదికారిక అధ్యక్షుడు బిఎల్ఆర్ విరక్యాతరాయప్ప తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అనైతిక పాలనతో పాటు చీటకి జివోలతో అన్ని వర్గాలను మోసగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతం తెలుగుదేశం ప్రభుత్వంలో జగిరి అభివృద్ధి తప్పా వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక అభివృద్ధి కూడా చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నికి చంద్రబాబు సేవలు చాలా అవసరమని ప్రస్తుతం ప్రజలు గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు చేపట్టిన అనేక సంస్కరనల ద్వారానే రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిచిందని ఆయన వివరించారు.ప్రతి గ్రామంలోను ప్రజలు టిడిపి మొగ్గును చూపుతున్నారని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమాంలో టిడిపి సీనియర్ నాయకులు హనుమంతన పల్లి తిమ్మెగౌడ్,బుజ్జి శివకుమార్, బసవనపల్లి రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## మద్దనకుంటలో మహిళలకు ముగ్గుల పోటీలు


మహిళలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

అమరాపురం,జనవరి 16,ప్రభాతవార్త
మండల పరిధిలో మద్దనకుంట గ్రామనందు ఆగ్రామ మహిళలకు మద్దనకుంట నవనిర్మాణ యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకోని ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలు ఉత్సహంగా పాల్గొని గ్రామం మధ్యలోని దేవాలయ ప్రాంగణంలో యువసేన పేట్టిన నిభంధనల మేరకు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు.ఇందులో ప్రథమ బహుమతి దాత్రి,ద్వితియ బహుమతిని లావణ్య,త్రుతియ బహుమతిని రత్నమ్మ,నాలుగో బహుమతి సుమా,ఐదవ బహుమతి ఆశాలు గెలచి విజేతలుగా నిలచారు.ఈ సందర్భంగా మద్దనకుంట నవనిర్మాణ యువసేన సభ్యులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో బహుమతులను విజేతకు అందజేశారు.

ఈ సందర్భంగా నవనిర్మన యువసేన సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామంలో ఈ లాంటి సాంస్కృతిక మరియు కళానైపుణ్యాలతో కూడిన కార్యక్రమాలను నిర్వహజంచడంతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేసినట్లు వారు పేర్కొన్నారు.దీనికి ముఖ్యంగా గ్రామ ప్రజలు కూడా సహకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఇలాంటి ఆట పోటిలను ముగ్గులు పోటిలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఐక్యతను పెంపోందించడానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు మహిళలు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సవిత జన్మదిన వేడుకలు

- వేలాదిగా తరలివచ్చిన తేదేపా నాయకులు, కార్యకర్తలు


శుభాకాంక్షలు తెలుపుతున్న నిమ్మల కిష్టప్ప ఈరన్న తదితరులు

పెనుకొండ, జనవరి 16 ప్రభాతవార్త


గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎప్పటిలాగే అనాధ ఆశ్రమం లో జన్మదిన వేడుకలు జరుపు కుంటారు. అనంతరం అక్కడి నుంచి భారీ కాన్వాయ్ తెలుగుదేశం పార్టీలు ఎక్కడిక కక్కడ ఆమెకు ఘనస్వాగతం పలికి కేకులు కట్ చేయిం చారు. గోరంట్ల, పరిగి, రొద్దం, సోమందేపల్లి పెనుకొండ మండలాల నుంచి వందలాది వాహనాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 44వ జాతీయరహదారిపై జంక్షన్ వద్ద ఆమెకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ కారులో భారీ వాహన ర్యాలీతో దర్గా కూడలి వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ గజమాలను క్రేన్ సహాయంలో ఆమెకు అలంకరించారు. సవిత స్వగృహం వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలుగుదేశం పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని రాకకై తరలివెళ్లిన బిజెపి నేతలు


ప్రధానమంత్రికి స్వాగతం పలకడానికి వెళ్తున్న మండల బిజెపి నాయకులు

రొద్దం, జనవరి 16 ప్రభాతవార్త
నాసిక్ అకాడమీని ప్రారంభించడానికి పాలసముద్రంకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలికేందుకు రొద్దం నుంచి బైక్ ర్యాలీ ద్వారా మండల బిజెపి అద్యక్షులు నీరుగంటి వేణుగోపాల , ప్రధాన కార్యదర్శి తొగుట రవిశంకర్, కె.పవన్ తిప్పేస్వామి, సీనియర్ నాయకులు గంగాధర్, నారాయణరెడ్డి, మహాదేవరాజు, చిక్కప్ప, రామకృష్ణ, గంగన్న, శ్రీనివాస్‌రెడ్డి, రుద్ర, చంద్ర, ఆదిమూర్తి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలు సంతకాల సేకరణ


సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

అగళి, జనవరి 16 ప్రభాతవార్త
గత దాదాపు 40 రోజులుగా అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం రోజుకో రీతిలో వినూత్నంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పండుగలైనా పబ్బాలైనా అన్ని వదిలీ అంగన్‌వాడీలు నిరసన బాట పట్టారు. ధర్నాలు, నిరసనలు ఒకటి రెండు రోజులు చేసిన తర్వాత ఏ ప్రభుత్వమైనా స్పందిస్తుంది కానీ 40 రోజులుగా ఈ విధంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడంలేదని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంతకాలను సేకరిస్తూ ఈ విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.

## సీనియర్ తెలుగుదేశం నాయకుడు మృతి


నివాళులు అర్పిస్తున్న తేదేపా నాయకులు

అగళి, జనవరి 16 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఆలూడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ ఉగ్రప్ప(65) అనారోగ్యంతో మృతి చెందారు. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశ ంపార్టీకి సేవలు అందించారని ఉగ్రప్ప మరణం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశ ంపార్టీ నాయకులు అభిప్రాయ పడ్డారు. ఉగ్రప్ప భౌతిక కాయానికి జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ ఎంపిపి బసవరాజు, డీలర్ నరసింహమూర్తి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

## క్రికెట్ పోటీలలో హలుకూరు జట్టు విజేత


బహుమతి అందజేస్తున్న దృశ్యం

అమరాపురం,జనవరి 16,ప్రభాతవార్త
మండల పరిధిలో మద్దనకుంట గ్రామనందు నవనిర్మాణ యువసేన ఆధ్వర్యంలో రెండు రోజుల క్రికెట్ పోటిలలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 టిముల పాల్గొన్నాయి. సంక్రాంతి రోజు ఫైనల్‌గా హలుకూరు మరియు మద్దనకుంట జట్టు తలపడ్డాయి. ఇందులో మొదటి బ్యాటింగ్ చేసిన హలుకూరు జట్టు నిర్ణిల 8 ఓవర్లలో 56 పరుగులు చేసి విజేతగ నిలచింది.అనంతరం బ్యాటింగ్ చేసిన మద్దకుంట జట్టు 8 ఓవర్లకు కేవలం 44 పరుగులు చేసి రన్నర్‌గా నిలచింది. విన్నర్‌గా నిలచిన హలకూరు జట్టుకు 15 వేల బహుమతితో పాటు సీల్డ్‌ను,రన్నర్‌గా నిలచిన మద్దకుంట జట్టుకు 12 వేల రూపాయల బహుమతితో పాటు సీల్డ్‌ను మద్దనకుంట నవనిర్మాణ యువసేన సభ్యులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో అందజేశారు.

## ఓటమి భయంతోను నాపై అసత్య ప్రచారాలు


మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, జనవరి 15, ప్రభాతవార్త
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తనపై చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని, అలాంటి వారికి త్వరలోనే బుద్ధి చెబుతామని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళ వారం ఆయన పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యం నందు విలేకరులతో మాటాల్డఉతూ, ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో తాను పార్టీ మారుతానంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక అధికార పార్టీ నాయకులు ఇలాంటి విషప్రచారాలు చేస్తున్నారని, తాను తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు కుటుంబానికి విధేయుడుగా ఉంటానన్నారు. తాను రాజకీయాలకైనా శాశ్వతంగా స్వస్తి చెబుతానే కానీ పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి విష ప్రచారాలు చేస్తున్న వైఎస్ఆర్ పార్టీ నాయకులపై తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తనకే టికెట్ లభిస్తుందని, విజయం తనదేనన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన తనకు బ్రహ్మరథం పడుతున్నారని, గ్రామాల్లో తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే తనపై వైకాపా నాయకులు సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

## సాయి విద్యార్థులకు బహుమతులు ప్రదానం


విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యాలు

పుట్టపర్తిరూరల్, జనవరి 15, ప్రభాతవార్త
శ్రీసత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ట్రస్ట్ వర్గాలు బహుమతులు ప్రదానం చేశాయి. సోమవారం సాయంత్రం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సాయికుల్వంత్ సభామండపం నందు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ నెల 11న హిల్‌వ్యూ స్టేడియంలో జరిగిన క్రీడా విన్యాసాలలో పుట్టపర్తి, అనంతపురం, బృందావన్, ముద్దనహళ్ళి, సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. ఊరేగింపుగా ప్రశాంతి నిలయంకు చేరుకున్న విద్యార్థులకు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా క్రీడల్లో తమ అనుభవాలని వర్ణిస్తూ ఐదు మంది విద్యార్థులు ప్రసంగించారు. అనంతపురం, పుట్టపర్తిక్యాంపస్‌లకు చెందిన అధ్యాపకులు ప్రసంగిస్తూ సత్యసాయి బాబా విద్యార్థులను తన ఆస్తిగా భావించారని, విద్యతో పాటు బాబా వారు క్రీడలకు ముఖ్యప్రధాన్యత ఇచ్చారన్నారు. ప్రత్యేక క్రీడా విన్యాసాలు నిర్వహజంచడం ఆనవాయితీగా వస్తోందని, ఈ క్రీడలలో ప్రతిభ కనబరచిన విద్యార్ధుకలు యూనివర్సిటీ ఛాన్సలర్ చక్రవర్తి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాంస్థల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ


పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తచెరువు, జనవరి 15, ప్రభాతవార్త
పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శ్రీసత్యసాయి జిల్లా వడ్డెర సంఘం నాయకులు దలవాయి వెంకటరమణ సిమెంట్ పోలన్న, కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చంద్రన్న కానుకగా పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు నాయకులు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం కొత్తచెరువు పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకువస్తున్నారని, అలాంటి కార్మికులకు ముఖ్యమంత్రి వారి న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు వేతనాలు పెంచి కనీస సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీలో పని చేసే గ్రీన్ అంబాసిడర్లకు కార్మికులకు కూడా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, అనంతపురం పుల్లప్ప, నల్లమాడ గంగులప్ప, ఒలిపి వెంకటరమణ, నారాయణ పాల్గొన్నారు.

## నాలుగురోజులుగా విద్యుత్ సరఫరా లేదని ధర్నా


సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రజలు

బుక్కపట్నంరూరల్, జనవరి 15, ప్రభాతవార్త
బుక్కపట్న మండల పరిదిలోని బుచ్చయ్యగారిపల్లిలో గత నాలుగురోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిరసన వ్యక్తం చేస్తూ సబ్ స్టేషన్ ఎదుట ప్రజలు బైఠాయించారు. సంక్రాంతి పండుగకు ఎక్కడి నుండో పిల్లలు, అల్లులు, ఆడపడుచులు, గర్భవతులు వచ్చారని, ఐలన్‌మెన్‌కి కరెంట్ ఎఇకి గత ఊడు రోజులుగా ఫిర్యాదు చేస్తునా ్న పట్టించుకోవడం లేదని వాపోయారు. తమ గ్రామానికి విద్యుత్ సరఫరా చేసేవరకు సబ్ స్టేషన్ వదిలి వెళ్ళమని భీష్మించుకొని కూర్చున్నారు.

## బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న సామకోటి ఆది నారాయణ

పుట్టపర్తిటౌన్, జనవరి 15, ప్రభాతవార్త
మండల పరిధిలోని వెంగళమ్మచెరువులో పేద రైతు సూర్యనారాయణకు చెందిన గడ్డివాము కాలిపోయిందని, బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపిజిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, సోమవారం రాత్రి రైతు సూర్యనారాయణకు చెందిన గడ్డివాము కాలిబూడిదవడంతో దాదాపు రూ.30 వేలు నష్టం జరిగిందని, పాడిపశువులతో జీవనం చేసుకుంటున్న బాధితుడి పశుగ్రాసం కాలిపోవడంతో పశువులకు ఏం పెట్టిపోషించగలడని, తద్వారా ఆయన జీవనోపాధిపై ప్రభావం పడుతుందన్నారు. తన వంతు ఆయనకు కొంత ఆర్థిక సాయం అందించానని, ప్రభుత్వం పశుగ్రాసం కోనుగోలుకు సాయం అందించాన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పతోఆటు వికలాంగుల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, టిడిపి నాయకులు సత్యనారాయణ, వెంకటేశు, కిష్టప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జయహో బిసి సదస్సు

## - సదస్సును విజయవంతం చేద్దాం - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపు





ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

నగరంలో నిర్వహించే సదస్సులను విజయవంతం చేయాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి బుధవారం నిర్వహించే బిసి సదస్సు వేదికను, ఏర్పాట్లను అలాగే 18న ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించే లలిత కళాపరిషత్తు వేదికను, 20న గుత్తి రోడ్డులోని జీకెయం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ముస్లిం మైనార్టీ సదస్సు వేదికను, పరిశీలించి ఏర్పాట్లు ఉధృతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిల ప్రగతి తేదేపా తోనే సాధ్యమని, జయహో బిసి సదస్సు అయిదవ రోడ్డులోని సాయి బాబా గుడి దగ్గర బుధవారం నిరన్వహిస్తున్నామని, మహిళలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పార్టీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటి సారిగా బిసిల రక్షణ చట్టం తెచ్చి వారికే అన్ని విధాల అండగా నిలవాలని నిర్ణయించిందని, బిసిలకు వెన్నుదన్నుగా నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు నిలిచారన్నారు. గత ప్రభుత్వంలో బిసిల కోసం అనేక పథకాలు చేపట్టారని, వచ్చే ఎన్నికల్లో బిసిలు అతా తేదే పాకు అండగా ఉండాలని పేర్కొన్నారు. 18న లలిత కళాపరి షత్‌లో ఎన్టీఆర్ వర్ధంతి వేదుకల సందర్భంగా రక్తదాన శిబిరంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 20న ముస్లిం మైనార్టీ సదస్సు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నా రు. ఇక ఎన్నికలు 80 రోజులు మాత్రమే సమయం ఉందని, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సదస్సులు విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా, నారాయణ స్వామి యాదవ్, సరిపూటి రమణ, దలవాయి వెంకట్ నారాయణ, సిమెంట్ పోలన్న, సుధాకర్ యాదవ్, డిస్కోబాబు, జేయం బాషా, మార్కెట్ మహేష్, పోతుల లక్ష్మి నరసింహులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి అకాడమీని ఏర్పాటు చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు

## - సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలుకుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో గోరంట్ల ప్రాంతంలో ప్రపంచ స్థాయి శిక్షణ సంస్థను ఏర్పాటు చేసినందుకు దేశ ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పాలసముద్రం దగ్గర మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న సమావేశంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమీ రెండో క్యాంపస్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కస్టమ్స్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కంట్రోల్‌లో కెపాసిటీ బిల్డింగ్ లో సమగ్ర శిక్షణ అందించే ఈ సంస్థ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, సిబిఐసి వంటి సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారుల కోసం ఉద్దేశించినది అన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాలో ఒకటైన అనంతపురం జిల్లాలో ప్రపంచ స్థాయి సంస్థ అయినటువంటి ఈ అకాడమిని నెలకొల్పినందుకు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీకి నా ప్రగాఢ ధన్యవాదాలు, ఈ సంస్థను ఇక్కడకు తీసుకొచ్చే గొప్ప ప్రయత్నం చేయడమే కాకుండా, ఇది సాధించేం దుకు నిర్మాలాసీతారామన్ అనేక సందర్భాలలో ఇక్కడికి రావడం, దీని కోసం మంచి ప్రయత్నం చేయడం మన కళ్లెదుటే కనిపించే వాస్తవం. మన రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ఇలాంటి మంచి సంస్థ మన రాష్ట్రం పేరు. ప్రతిష్టను మన దేశంలో కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిబింబించేలా.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్నింటిని అను సంధానించే గొప్ప సంస్థగా నిలుస్తుంది. దీన్ని తీసుకొచ్చినందుకు మరొక్కసారి నరేంద్రమోదీకి, నిర్మలా సీతారామన్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

# డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం.విక్టర్ ప్రసాద్



మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం.విక్టరీ ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 19వ తేదిన విజయవాడలోని స్వరాజ్ మైదనాంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబే ద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం. విక్టరీ ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడు తూ.. విజయవాడలోని బందర్ రోడ్డులోని చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదనాంలో దేశంలో కనీవిని ఎరుగని విధంగా 400 కోట్ల రూపాయలు వెచ్చించి 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. విగ్రహంతో పాటు 3వేల మంది కూర్చు నే మల్లి కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యాన కోసం ప్రత్యే క హాల్, అద్భుతమైన కళా ఖండాలు, గ్రీసరి ఏర్పాటు చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చాలా ప్రతిష్టా త్మకంగా, పకడ్బందీగా రాష్ట్ర వ్యా ప్తంగా అన్ని కులాలు, లక్షలా ది జనం సమీకరించే విధంగా, ఎం పిలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతి నిధులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ందంగా పాల్గొనే విధంగా ప్రజా శిక బద్దంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాణి సుస్మిత, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూధన్‌రావు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల రెసిడె న్షియల్ పాఠశాలల జిల్లా కోఆర్డినేటర్ మురళీకృష్ణ, అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం..

## - చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు - టిడిపి సీనియర్ నేత పిజెఆర్





మాట్లాడుతున్న పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

పూజలు చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు గెలవాలని సంకల్పంతో గుంతకల్లులో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిజెఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాళ్లజీవానందరెడ్డి, భవిష్యత్తు గ్యారెంటీ ఉండాలంటే బాబు రావాలన్నారు. గుంతకల్లున ఇయోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు అందరితో కుటుంబ సమేతముగా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.,. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేరుకే ఎమ్మెల్యేలు కానీ పెత్తనం అంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిది అని అన్నారు. నియోజకవర్గంలో స్థానిక స్థితి గతులు, సమస్యలు అవగాహన సమస్య స్థానికంగా ఉన్న నాయకులకు మాత్రమే అర్థం అవుతుందని కానీ ఎక్కడో తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి బటన్ నొక్కే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఏమి అర్థం అవుతుందన్నారు. కేవలం బటన్ నొక్కడంతో సమస్యలు నెరవేరుతాయి అనుకోవడం నీ మూర్ఖత్వం అన్నారు. ఇందుకో సమేనా మీరు పాదయాత్ర చేసింది.. ఇందు కోసమేనా నీకు ఆంధ్రప్ర దేశ్‌ప్రజలు నీకు 151 మంది ఎమ్మెల్యేలు, 22 ఎంపీలను ఇచ్చిందిన్నారు. శాశ్వత పరిష్కారం చూపే విధంగా మీ పరిపాలన ఉండాలి కానీ కేవలం బటన్ నొక్కి గుడ్డివాడు కూడా పరిపాలన చేస్తారన్నారు. నిరుద్యోగులకు ఎక్కడ పరిశ్రమలు కూడా నెలకొల్పలేదన్నారు. గ్రామాలలో సర్పంచులకు ఇవ్వాల్సిన నిధులు దారి మళ్లించారు. అమ్మఒడి పథకానికి వాడారు. బిటెక్ ఎంటెక్ చదువుకున్న వారిని వాలెంటరీ పేరుతో సరిపెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలెంటరీని పెట్టి కుటుంబాల పర్సనల్ డేటాను మీకు చేరవేసేందుకే ఇవాళ వాలంటరీ వ్యవస్థ పెట్టారన్నారు. ఇటీవల సర్పంచులు నిధులు విడుదల కాక నిరసనకు దిగిన ఘటనలు కేవలం ఈప్రభుత్వంలోనే జరిగాయన్నారు. చివరకు జగన్ నియమించిన వాలెంటీర్‌లు కూడా తమకి జీతాలు పెంచాలని ధర్నా చేయడం సిగ్గు చేటన్నారు.

# పంచాయితీ కార్మికులకు చంద్రన్న కానుక నూతన వస్త్రాల పంపిణీ



వస్త్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సంఘం గౌరవాధ్యక్షులుదళవాయి వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు, వడ్డే సిమెంట్ పోలన్నల సౌజన్యంతో కొత్తచెరువు, బుక్కపట్నం పంచాయితీలలో కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయితీ కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉండడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. పంచాయితీ కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారని, అధికారంలోకి రాకముందు వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పంచాయితీ కార్మికులకు జీతాలు పెంచుతామని ప్రగల్భాలు పలికి అధికా రంలోకి వచ్చిన తర్వాత వారు అడుగుతున్న న్యాయమైన కోర్కెలను కూడా తీర్చకపోవడం చాలా అన్యాయమని ఆవేదన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దండగల మారె ప్ప, అనంతపురం పుల్లప్ప, నల్లమాడ ఎర్రవంకపల్లి గంగులప్ప, వలిపి వెంక టరమణ, మాలకాపురం చిన్న వెంకటరమణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని యంఆర్‌పిఎస్, యంయస్‌పి విజ్ఞప్తి - సామ్రాట్ కెబి.మధు



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇచ్చి టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించి సుప్రీం కోర్టులో ఏడు మంది జడ్జిల ధర్మసనం ద్వారా త్వరగా పూర్తి చేసుకొని బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఎబిసిడిలకు చట్టభద్రత కల్పించాలని కోరుతూ శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలో నిర్మించ బడిన టువంటి నాకిస్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేయు నిమిత్తం శ్రీ సత్యసాయి జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ, విహెచ్‌పిఎస్ తదితర అనుబంధ సంఘాలన్నీ కూడా పాలసముద్రం విచ్చేసి ఎస్సీ వర్గీకరణ పట్ల నరేంద్ర మోదీ వర్గీకరణ అంశంపై చూపించిన చొరవకు కృతజ్ఞతలు తెలియజేయ చేసి, ఎస్సీవర్గీకరణ విషయం మరింత వేగంగా జరిగే విధంగా చూడాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఆర్‌పి యస్, ఎంఎస్‌పి అనంతపురం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ కె.బి.మధు మాదిగ ఎంఎస్‌పి, ఎంఈఎఫ్ జాతీయనాయకులు అమర్‌నాథ్, వై.గంగాధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సకేతు మధు సూదన్, మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వతంత్రకుమార్, ఎంఎస్‌పి కదిరప్ప, పామిడికుమార్, సైకిల్ నరసింహులు, వనావోలు నారాయణ, మండలపల్లి గంగన్న, ఎంఈఎఫ్ గోరంట్ల గౌరవాధ్యక్షులు ఎస్‌వి రమ ణ, మండల ప్రధాన కార్యదర్శి పి.ఓ బులేసు, కార్యవర్గ సభ్యులు కె.త్రివిక్రమరావు, ఎ.నగేష్, పివి. నాగరాజు, జిల్లా నాయకులు గుడిసి రామాంజి, నిషార్ అహ్మద్ రేకుల కుంట రామాంజి, ఎరుకుల సంఘం అధ్యక్షులు సాకే గోవిందు, ముత్యాలమ్మ, శాంతమ్మ, జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## భారతదేశ అత్యున్నత జాతీయ యువ పురస్కారాన్ని అందుకున్న బిసాటి భరత్





అవార్డు అందుకుంటున్న బిసాటి భరత్

అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన బిసాటి భరత్ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు యువతకు అందించే అత్యుత్తమ జాతీయ యువ పురస్కారాన్ని మంగళవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్ లో జరిగిన 27వ జాతీయ యువజ నోత్సవాలలో భాగంగా యువజన వ్యవహారాలు క్రీడల శాఖ మంత్రి నిషిత్ ప్రమాణిక్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా యువతకు భరత్ సందేశాన్ని అందించారు.. నాకు ఈ అవార్డు రావడం పట్ల ఇంకా ఎక్కువగా రెట్టింపు ఉత్సాహంతో సమాజానికి సేవలు చేయాలని పేర్కొన్నారు. అలాగే యువత కూడా సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా సమాజానికి కొంత సేవలు అందించాలని పేర్కొన్నారు. యువత తలుచుకుంటే దేన్నైనా సాధించవచ్చునని, స్వామి వివేకానంద చెప్పిన ఇనుప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత 100 మంది ఉంటే కొండను సైతం కరిగించ వచ్చు అన్నారు. మనం ఆయన స్ఫూర్తిని తీసుకొని తమ వంతుగా చదువుతోపాటు సమాజానికి కూడా సేవలు అందించి, ప్రధాన మంత్రి కలలు గన్న అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి యువత నడుం బిగించాలని అని పేర్కొన్నారు.

## డిటిఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



మంజుల



బి.పురుషోత్తం

అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

నగరంలోని స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో డీటిఎఫ్ సిఈ జార్జ్ అధ్యక్షతన అనంతపురం అండ్ సత్య సాయి ఉమ్మడి జిల్లాల డీటి ఎఫ్ ఎన్నికలు జరిగాయి. అనంతపురం జిల్లా అధ్యక్షులుగా మంజుల (పిఎస్ హెచ్‌ఎం) ప్రధాన కార్యదర్శిగా బి.పురుషోత్తం, ఉపాధ్య క్షులు బి.సరోజిని, కృష్ణ, సుజాత, కవి తారాణి, ఉపకార్యదర్శులు చాంద్ బాషా, కాశమ్మ, శంకర్‌రెడ్డి, ధనలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్లుగా విజయ్ డానియల్, దౌలత్‌ఖాన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి స్వాగతం పలికిన గోనుగుంట్ల



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరితో గోనుగుంట్ల సూర్యనారాయణ

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

ఆం ధ్రప్రదేశ్‌లో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ క్యాంపస్‌ను ప్రారంభించిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి వారితో కలిసి గోనుగుంట్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఆంధ్రరేఖ క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ యల్‌యం.ఉమామోహన్‌రెడ్డి



క్యాలెండర్‌న్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త

ఆంధ్రరేఖ క్యాలెండర్‌ను గ్రంథాలయ సంస్థ చైర్మన్ యల్‌ఎం. ఉమామోహన్‌రెడ్డి ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మోహన్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరేఖ జిల్లా బ్యూరోగోపాల్, గోవిందప్ప, ప్రసాద్, శ్రీధర్, శాంతి స్వరూప్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత మండల అధ్యక్షులుగా కాయల సురేష్ యాదవ్



నియామక పత్రం అందుకుంటున్న కాయల సురేష్ యాదవ్

శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివా సులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేవాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ చేతులు మీదుగా మండల కేంద్రానికి చెందిన కాయల సురేష్ యాదవ్ తెలుగు యువత మండల అధ్యక్షునిగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జగన్నాథ్‌రెడ్డి, సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో యువత పాత్ర చాలా కీలకమని యువత ఓటర్లను చేర్పించి, ఆ ఓటర్లను చైత న్య పరిచి తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఆదినారాయణ, బెస్త నారాయణ స్వామి, మల్లికా ర్జున, దండు సతీష్‌రాయల్, దండు ప్రకాష్, ముని, బాబా వలి, మహ్మద్ తది తరులు పాల్గొన్నారు.

## 36వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరసన



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడివర్కర్లు

పుట్లూరు, జనవరి 16 ప్రభాతవార్త

అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న సమ్మె మంగళవారం 36వ రోజుకు చేరింది. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షులు సూరి మాట్లాడుతూ అంగనవాడివర్కర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్య క్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకట చౌదరి, అధ్యక్షులు పెద్దయ్య, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కెవిపిఎస్ నాగభూషణ్, మండల కార్యదర్శి రేణుక, అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు జయలలిత, అనంతలక్ష్మి, రమాదేవి, శశికళ, అంగన్‌వాడిటీచర్లు, హెల్పర్లు, సిఐటియు మండల నాయకులు పుణ్యపురుష, వీరరాఘవరెడ్డి, అహ్మద్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్



స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్

యల్లనూరు, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని శింగవరం వద్ద చిత్రావతి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపి ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## జయహో బిసి జయప్రదం చేయండి



మాట్లాడుతున్న బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న

అనంతపురం అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నగరంలోని 5వ రోడ్డులోని షిర్డి సాయిబాబా దేవాలయం వద్ద జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చయాలని బిసి సెల్ నగర అధ్య క్షులు సిమెంట్ పోలన్న పిలుపు నిచ్చారు. మంగళవారం టిడిపి అర్బన్ కార్యాలయంలో విలేకరుల తో ఆయన మాట్లాడారు. జయహో బిసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి హాజరవుతారన్నారు. కావున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగం నాయకులు, సాధజకార కన్వీనర్లు, బిసి నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు తప్పక హాజరై కార్యక్రామిన్న విజయవంతం చేయాలని కోరారు.

## ఎడ్ల బండలాగుడు పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అనంతపురం రూరల్ ఏ.నారాయణపురం గ్రామంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఒంగోల్ ఎడ్ల బండలాగుడు పోటీల్లో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కేటగిరికి సంబంధించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు.

## సీఎం జగన్‌కు స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు అధికారులు

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమీ రెండో క్యాంపస్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం ఆప్యాయంగా మాట్లాడడంతో నేతలు, అధికారులు ఆనందానికి గురయ్యారు.

## రెండు గ్రామాల్లో పప్పుశనగ పంటకోత ప్రయోగం



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట, కందికాపుల గ్రామాల్లో పప్పు శనగ పొలాల్లో వ్యవసా యాధికారులు పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి పంటకోత ప్రయోగంలో 1.80 కిలోలు, రెండవ ప్రయోగంలో 2.90 కిలోల దిగుబడి వచ్చినట్లు ఎంపిఇఒ సుమతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జె.సి సేవా సంఘం ఆధ్వర్యంలో వీల్‌చైర్ అందజేత



వీల్‌చైర్ అందచేస్తున్న తేదేపా నాయకులు దేరంగుల నాగశేఖర్, మధురాజు

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని పిన్నేపల్లి గ్రామంలో మంగళవారం మహేం ద్ర అనే వికలాంగునికి తేదేపా నాయకులు వీల్‌చైర్ అందచేశారు. తమ నాయకులు జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి సూచనల మేరకు దేరంగుల నాగశేఖర్, పెయింటర్ విజయ్, మధురాజు, చంద్ర వారి సౌజన్యంతో ఈ వీల్‌చైర్‌ను అందచేసినట్లు గ్రామస్తులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు, జె.సి సేవాసంఘం మరిన్ని చేయను న్నట్లు వారు తెలిపారు.

## రైతు ఆత్మహత్య



మృతి చెందిన ఇంద్రసేనారెడ్డి

యల్లనూరు, జనవరి 16 ప్రభాతవార్త

మండలంలోని దంతలపల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి ఇంద్రసే నారెడ్డి పురుగులమందుతాగి ఆత్మహ త్యకు పాల్పడినట్లు ఎస్ఐ ధరణి బాబు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఇంద్రసేనారెడ్డి తనకున్న పొలంలో చీనీ పంటను సాగు చేయడానికి దాదాపు 16.6 లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడన్నారు. అయితే పంట సరిగారాక పోవడంతో మనస్థాపానికి గురై పురుగులమందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. మృతుని కుమారుడు గంగిరెడ్డి నరసింహారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోడీ



దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

( మొదటి పేజీ తరువాయి ) చదువుతుండగా ప్రధాని నరేంద్రమోడి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం సుందరకాండ, త్యాగరాజ సంకీర్తన గానం చేసిన వారికి, తోలుబొమ్మలాట నిర్వహించిన వారికి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మను ప్రధాని మోడి ఘనంగా సత్కరించారు. ప్రధాని గర్భగుడి నుండి నాట్యమండపంలోనికి రాగానే మైనాస్వామి ఆలయ చరిత్రను వివరించగా ప్రధాని నరేంద్రమోడి శ్రద్ధగా ఆలకించారు. వేలాడే స్తంభాన్ని చూసి ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆలయంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు మహాద్భుతంగా వున్నాయని ఇవి విజయనగరరాజులకు నిదర్శనంగా నిలిచాయని ప్రధాని నరేంద్రమోడీ హర్షం వ్యక్తం చేశారు. భారతీ య చారిత్రాత్మక వారసత్వ సంపదను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా లేపా క్షిలో ప్రధాని కార్యాలయం భద్రతా సిబ్బంది, రాష్ట్ర, జిల్లా పోలీసు యంత్రాంగం, అధికా యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాలసముద్రం సమీపంలో నూతనంగా నిర్మించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ పరోక్ష పన్నులు నార్కోటిక్స్ ఇనిస్టిట్యూట్ (నాసిన్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ బయలుదేరి వెళ్లారు.

04ATP16_04ATP16.qxd 16-01-2024 PM 11:16 Page 1



# ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పర్యటన సందర్భంగా ప్రధాని, ముఖ్యమంత్రి పర్యటనల చిత్రమాలిక






















## ఈ సారి హిందూపురంలో గెలవాల్సిందే - నవీన్, వేణురెడ్డిలతో సిఎం జగన్

హిందూపురం, జనవరి 16 ప్రభాతవార్త

ఈ సారి ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే స్థానాన్ని ఖచ్చితంగా గెలవాల్సిందేనని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన నిశ్చల్, ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక భర్త గుడ్డంపల్లి వేణురెడ్డిలను ఉద్దేశించి స్పష్టం చేసినట్లు తెలిసింది. గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమీ ప్రారంభోత్సవానికి మంగళవారం సిఎం విచ్చేసిన సందర్భంగా హిందూ పురంకు చెందిన వైసిపి నాయ కులు స్వాగతం పలికారు. సమన్వయంతో సహకరించుకుని ఎన్నికల్లో గెలిపించు కురావాలని నీవన్‌కు జగన్ సూచించగా వంద శాతం కలిసి పని చేస్తున్నా మని ఖచ్చితంగా గెలుస్తామని తమ నేతకు వారిద్దరూ హామి ఇచ్చినట్లు సమా చారం. కాగా వైసిపి నాయకురాలు మధుమతిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి కూడా సిఎంకు స్వాగతం పలికిన వారిలో వున్నారు.



సిఎంతో నాయకులు నవీన్, వేణురెడ్డి

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



అన్నదానం నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య

అనంతపురం సిటీ, జనవరి 16 ప్రభాతవార్త

డిప్యూటీ మేయర్‌వాసంతి సాహిత్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహజంచారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తన తండ్రి దాసరి వెంకటరమణ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అన్నదాన కార్యక్రమాని ్న నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## నమో:నరసింహా..

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త

ఓచేత విల్లు.. మరోచేత బాణం ధరించి పార్వేటకు వచ్చిన కదిరీ సున్ని భక్త జనం నమో నరసింహా అంటూ కీర్తించారు. ప్రతి యే టా కనుమ పండుగ రోజున ఖాద్రిశుని పార్వేట ఉత్సవం నిర్వ హించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ గ్రామంలోనే మంగళ వా రం ఖాద్రి నరసింహస్వామి పార్వేట ఉత్సవం అశేష భక్త జనుల కోలాహలం మధ్య కన్నుల పండువగా జరిగింది. ఉదయం స్వా మివారి ఆలయంలో వారికి నిత్య పూజలు నిర్వహించి శ్రీవా రు స్తోత్రాద్రి (కదిరి కొండ) అక్కడ పూజలు నిర్వహించి అక్కడకు విచ్చేసిన భక్త జన కోటి జనులకు పార్వేట ఉత్సవ విశిష్టతను వివరించారు. కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్‌గోపాల్‌కృష్ణ, కమిటీ సభ్యులతో కలిసి కొండ వద్దకు చేరుకుని శ్రీవారి పార్వేట ఉత్సవంలో పాల్గొన్నారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆలయ కమిటీకి, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

**పాల పొంగుల ఉత్సవం :** కదిరి కొండ వద్ద పూజలు ముగించుకున్న శ్రీవారు కుమ్మరవాండ్లపల్లి వద్ద ఉన్న పాలు అరగింపు మంటపం వద్దకు చేరుకున్నారు. అప్పటికే పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఆచారం ప్రకారం యాదవులు స్వామివారికి పాలపొంగులు నిర్వహించారు. నరసిం హుడు పాలు ఆరగించిన అనంతరం దర్శన భాగ్యం కలిగించారు. కోలాహలంగా పార్వేట ఉత్సవం : పాల పొంగుల ఉత్సవం ముగిసిన అనంతరం స్వామివారు సాయం సంధ్య వేళ రైల్వే సమీపంలోని పార్వేట మండపం వద్దకు చేరుకున్నారు. ప్రతియేటా లాగానే ఆచారం ప్రకారం కుందేలును జనం మద్యకు వదిలారు. కుందేలు పరుగులు తీయగా భక్తులు దాని వెం టపడి పట్టుకున్నారు. కుందేలు బాగాలను తలాముక్క లాక్కున్నారు.



పార్వేట ఉత్సవంలో పాల్గొన్న భక్తులు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**హర్వ వాహనంపై ఊరేగిన శ్రీవారు :** .స్వామివారు విశేష అలంకరణతో హర్వ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగుతూ భక్తులకు ధర్శనం ఇచ్చారు. తిరిగి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్ద చూర సంవాదం నిర్వహించిన తర్వాత స్వామివారు ఆలయంలోకి ప్రవేశించడంతో పార్వేట ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచే కాక, కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పార్వేట ఉత్సవంలో పాల్గొని ఖాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ సిఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా జగన్‌దే విజయం - కుప్పంలో కూడా చంద్రబాబు ఓడిపోవడం తథ్యం - షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దారెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాన్ను ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా మరోమారు వైసీపీ విజయం సాధించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్ర షాప్ చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి స్పష్టంచేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణ పురంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎద్దుల రాతి దూ ళం లాగుడు పోటీల్లో బైరెడ్డి సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు రెండు నెలలు మాత్రమే గడువు ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షే మ పాలనతో అన్ని వర్గాల ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నా యకత్వంలోని వైసీపీ పార్టీ ఒకవైపు ప్రతిపక్ష పార్టీలు అన్ని మరోవైపు నిలుస్తున్నాయన్నారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేశానని చెప్పుకు నే చంద్రబాబు తన పాలనలో జరిగిన స్కాంలన్నీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత బయటపడుతు న్నాయన్నారు. చంద్రబాబునాయుడు అవినీతిలో జైలుకు వెళ్లి నలుగురు షూరిటీగా ఇస్తే బయటికి వచ్చిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి నాయకత్వంలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటున్నారని ఎద్దేవా చేశారు. ఎవరైనా కుటుంబంలో వ్యక్తి ఇబ్బందిపడితే వారి కుటుంబీకులు వారి వెంట ఉంటారని, అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడుని అరెస్టు చేస్తే నారాలోకేష్ ఇక్కడ ఉండకుండా ఢిల్లీకి వెళ్లాడన్నారు. పవన్ కళ్యాణ్ సైతం తన తల్లిని చంద్రబాబు లోకేష్ అవమా నించారని రాష్ట్రమంతా తిరిగి చెప్పుకున్నారన్నారు. మనకుటుంబంలో ఎవరి నైనా, ఎవరైనా అవ మాని స్తే కొడతం తిడతాం కుదిరితే నరు కుతామన్నారు. అందుకు భిన్నం గా నేడు పవన్ కళ్యాణ్ తన తల్లిని గురించి చంద్రబాబు నా యుడు, నారా లోకేష్ అసభ్యంగా మాట్లాడారని పవన్ కళ్యాణ్ చెప్పుకుని నేడు అదే పార్టీతో పొత్తుపెట్టుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన కోరుకుంటున్నారని, అందులో భాగంగానే కుప్పంలో ప్రజలు చంద్రబాబు నాయుడును ఓడించే పరిస్థితి స్పష్టంగా ఉందన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర యాదవ కార్పోరేషన్ హరీష్ యాదవ్, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దారెడ్డి